1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక


RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 109
శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ప్రజలే దేవుళ్లుగా నిర్ణయాలు తీసుకోండి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 23) ఏ నిర్ణయమైనా తీసుకునేటప్పుడు 'నాగరిక్ దేవోభవ' (ప్రజలే దేవుళ్ళు) అనే సూత్రాన్ని గమనంలో పెట్టుకుని పనిచేయాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. ప్రభుత్వం తన పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు సేవలు అందించాలని చెప్పారు. ఈ నెల 21న జరిగిన 'సివిల్ సర్వీసెస్ డే'ను పురస్కరించుకుని దేశంలో కోటిమంది ప్రభుత్వోద్యోగులకు ఆయన లేఖలు రాశారు. హిందీ, ఇంగ్లిష్‌తో పాటు తెలుగు సహా పలు ప్రాంతీయ భాషల్లోనూ వీటిని రాసి అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఉద్యోగులకు పంపించారు. "సహానుభూతితో పాలన అందాలి. ప్రజాసేవల్లో ఉన్నవారు.. జీవితకాలం నేర్చుకునేందుకు ఉత్తమ ఉదాహరణగా నిలవాలి. ▶మిగతా 2లో

# అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతాం



- రాంబిల్లిలో రూ.5,400 కోట్లతో రెన్యూ సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యమని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైందని విమర్శ
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 23)
భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఈ జిల్లా పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో వెనుకబడిన రంగారెడ్డి జిల్లా ఎలాగైతే సంపన్న ప్రాంతంగా మారిందో, విశాఖకు సమీపంలో ఉన్న అనకాపల్లిని కూడా మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ సోలార్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 6.5 గిగావాట్ల ఇన్‌గాట్-వేఫర్ తయారీ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధిపై తన ప్రభుత్వ దార్శనికతను ఆవిష్కరించారు.

**పెట్టుబడులతో పునర్నిర్మాణం**

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు రెన్యూ ఎనర్జీ సంస్థ భారీ పెట్టుబడితో ముందుకు రావడం శుభపరిణామమన్నారు.


కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, రాంబిల్లిలో సోలార్ ఫలకాల తయారీ పరిశ్రమ రావడం ద్వారా రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ▶మిగతా 2లో

## మహిళలకు చట్టసభల్లో అవకాశం ఇవ్వకపోతే ఎలా? వెంకయ్య నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 23) ఇష్టపడి చేసిన పనిని.. కష్టపడి చేస్తే.. నష్టపోయేది లేదని పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కన్నతల్లి, గురువును ఎప్పుడూ మరిచిపోకూడదని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ▶మిగతా 2లో

## పదేపదే వివాదాలేంటి?



- ఫ్లెక్సీలపై ఫొటోల పేరుతో ఘర్షణలు సరికాదు
- తెదేపా పిఠాపురం ఇన్‌ఛార్జి వర్మపై చంద్రబాబు అసహనం
- తన మాటగా వర్మకు చెప్పాలని పల్లాకు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 23)
పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) సమావేశంలో చోటుచేసుకున్న ప్రొటోకాల్ రగడపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేపదే వివాదాలేంటని ప్రశ్నించారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వర్మపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య ఉంటే పార్టీ అధిష్ఠానానికి, ప్రభుత్వ పెద్దలకు తెలియజేయాలి తప్ప పదేపదే వివాదాలకు కేంద్రంగా మారడం తగదని హితవు పలికారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వర్మకు తన మాటగా చెప్పాలని సూచించారు. 'ఐక్యంగా ఉండి ఆదర్శంగా నిలవాల్సిన నేతలు ప్రొటోకాల్, ఫ్లెక్సీల మీద ఫొటోల పేరుతో ఘర్షణ పడటం సరికాదు. ఇలాంటి గొడవల వల్ల ఎలాంటి లాభం ఉండదు. పైగా కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలకు ఇవి తప్పుడు సంకేతాలిస్తాయి. పార్టీ అంతర్గత క్రమశిక్షణను కాపాడాలి. నేతలు వ్యక్తిగత ప్రాధాన్యం కోసం పోటీపడకూడదు. కూటమి పార్టీల మధ్య ఐక్యత, క్రమశిక్షణ అత్యంత ముఖ్యం. ▶మిగతా 2లో

## హంతకులను తయారు చేసే ఫ్యాక్టరీ వైకాపా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 23)
జగన్ తరహాలోనే వైకాపా నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సవిత ఆరోపించారు. హంతకులను తయారుచేసే ఫ్యాక్టరీ వైకాపా అని విమర్శించారు. సమాజానికి మేలు చేసే నాయకులను తయారుచేయడమే తెదేపా పని అని అన్నారు. సాక్షులు, కుటుంబసభ్యులు, చివరికి న్యాయమూర్తులను కూడా బెదిరించడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు." తండ్రి శవం పెట్టుకొని రాజకీయం చేయడం, బాబాయ్ గొడ్డలి పోటు ఇప్పటికే చూశాం. జగన్ సైకో చేష్టలకు పరాకాష్టగా అనంతబాబు వ్యవహారం ఉంది. సుబ్రమణ్యం హత్య కేసు నిందితుల్ని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలేది లేదు" అని సవిత స్పష్టం చేశారు.


## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య.. ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్యల ఆరోపణలపై ఖర్గేకు ఈసీ నోటీసు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 23) ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ▶మిగతా 2లో

## చైనీయులకు పర్యాటక వీసాల జారీని పునరుద్ధరించిన భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 23) భారత్- చైనా మధ్య దౌత్య సంబంధాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే గత అయిదేళ్లుగా చైనా జాతీయులకు నిలిచిపోయిన పర్యాటక వీసాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించింది. ఈమేరకు హోంశాఖ తాజాగా మార్గదర్శకాలను జారీ చేసింది. గల్వాన్ ఘటన తర్వాత చైనా టూరిస్ట్ వీసాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. టూరిస్టు వీసాల జారీలో పొరుగుదేశంతో ఉన్న సంబంధాలు సాధారణస్థితికి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. ▶మిగతా 2లో

## చంపు.. దాచుకో.. దోచుకో.. ఇదే వైకాపా సిద్ధాంతం



ఎవరినైనా చంపు.. దోచుకో.. దాచుకో అనేదే వైకాపా సిద్ధాంతమని మంత్రి సంధ్యారాణి అన్నారు. జగన్ అండ ఉందనే సుబ్రహ్మణ్యంను హత్య చేసి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని ఆక్షేపించారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సాక్షులు చనిపోతున్నట్లే.. సుబ్రహ్మణ్యం కేసులోనూ ▶మిగతా 2లో

## భారత్, చైనాలపై వివాదాస్పద వ్యాఖ్యలను రీపోస్ట్ చేసిన ట్రంప్

- అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ రాసిన లేఖతో చెలరేగిన వివాదం
- భారతీయులను 'ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లు'గా అభివర్ణించిన సావేజ్
- అమెరికాలో పుట్టుకతో పౌరసత్వం ఇచ్చే చట్టంపై తీవ్ర వ్యతిరేకత
- ట్రంప్ చర్యతో జాత్యహంకార వ్యాఖ్యలకు మద్దతు పలికినట్లు విమర్శలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 23)
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. భారత్, చైనా వంటి దేశాలను "నరక కూపాలు" అని సంబోధిస్తూ, అక్కడి వలసదారులపై జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన ఒక పోస్టును ఆయన తన 'ట్రూత్ సోషల్' మీడియా ఖాతాలో రీపోస్ట్ చేశారు. ఈ చర్యతో ఆయనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ రాసిన ఈ పోస్టులో అమెరికాలో పుట్టుకతో పౌరసత్వంకల్పించే చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరిచారు. భారత్, చైనా వంటి దేశాల నుంచి ప్రజలు గర్భంతో ఉన్న తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి పిల్లల్ని కంటున్నారని, తద్వారా ఆ పిల్లలు తక్షణమే అమెరికా పౌరులుగా మారుతున్నారని ఆయన ఆరోపించారు. "ఇక్కడ పుట్టిన బిడ్డ తక్షణమే పౌరుడు అవుతాడు. ఆ తర్వాత వాళ్లు చైనా, భారత్ లేదా ▶మిగతా 2లో

## కొత్త పింఛన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. తొలి ప్రాధాన్యత వారికే!

- ఏపీలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు
- తొలి విడతగా వితంతువులకు జూన్ 12 నుంచి పింఛన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1.53 లక్షల మందికి కొత్తగా ప్రయోజనం
- ఆ తర్వాత దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇచ్చే యోచన
- కొత్త పింఛన్ల కోసం 10 లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 23)
ఏపీలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ నుంచి తొలి విడతగా వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్లు అందించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల గుర్తింపు, నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించారు. అధికారిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో కొత్తగా 1.53 లక్షల మంది వితంతు పింఛన్‌కు అర్హులుగా ఉన్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, ప్రభుత్వానికి నెలకు రూ.61 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు లెక్కగట్టారు. కాగా, కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ తీసుకునే భర్త మరణిస్తే, వారి భార్యలకు 'స్పౌజ్' కేటగిరీ కింద వెంటనే పింఛన్ ▶మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతాం

గ్రీన్ ఎనర్జీయే లక్ష్యం : రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ రంగంలో రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఒప్పందాలు (ఎంఓయూలు) సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థే రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోందన్నారు. అభివృద్ధికి విద్యుత్ వినియోగం ఒక సూచిక అని, అందుకే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ఆర్టీసీ కూడా 1,050 గ్రీన్ బస్సులను ప్రవేశపెడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని చంద్రబాబు ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏలు) రద్దు చేయడం, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపి 'ట్రూ అప్' ఛార్జీల రూపంలో వసూలు చేశారని విమర్శించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తమ ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణల ఫలాలను ప్రజలకు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రజలే దేవుళ్లుగా నిర్ణయాలు తీసుకోండి

. 21వ శతాబ్దం అనేక గొప్ప సవాళ్లకు, అవకాశాలకు నిలయం. పోకడలు అనునిత్యం మారిపోతున్నాయి. సరికొత్త సాంకేతికతలు, నవకల్పనలు నిరంతరం ఉద్భవిస్తున్నాయి. మన పౌరులే కాకుండా యావత్ ప్రపంచం మన నుంచి ఎంతో ఆశిస్తున్న కాలమిది. ఈ చరిత్రాత్మక శకం నుంచి గరిష్ఠ ప్రయోజనం సిద్ధించేలా ప్రభుత్వ సేవలు, పని సంస్కృతి ఉండటం ముఖ్యం. నేర్చుకోవడాన్ని జీవితాంతం కొనసాగించడం అలవాటుగా మారాలి. మీరు మెరుగవుతున్నకొద్దీ దేశం మెరుగుపడుతుంది. మీరంతా కర్మయోగులు. ప్రస్తుతం దేశం నలుమూలలా రకరకాల పండుగలు జరుగుతున్నాయి. అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఆశలు, సరికొత్త ఆరంభాలతో ఇవి ముడిపడి ఉన్నాయి. నేర్చుకుని ఎదిగేందుకు ఉద్దేశించిన 'సాధనా సప్తాహ్'లో మీరు భాగస్వాములయ్యారు. ప్రజాసేవా రంగంలోకి వచ్చినందుకు మీకందరికీ అభినందనలు.

నేర్చుకోవడం నిరంతర క్రతువు: ఏదోఒక కొత్తది ఆవిష్కరించడం జీవితంలో ఉత్తమమైనదిగా నిలుస్తుంది. ఈ కుతూహలాన్ని సజీవంగా ఉంచాలి. మిషన్ కర్మయోగి ఉద్దేశం కూడా ఇదే. ఇదొక బృహత్తర యత్నం. నిరంతరం నేర్చుకుంటూ ఉండటం మనలో సానుకూల శక్తిని నింపుతుంది. అలా మారడం ఎంతమాత్రం ఐచ్ఛికం కాదని మీరు ఏకీభవిస్తారనుకుంటున్నా. ముందుకు వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. అడ్డుగోడలు తొలగించుకుని.. ఎవరి తీరులో వారు చేసుకుంటూ పోవడం కాకుండా ప్రభుత్వం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించేలా మారాలి' అని మోదీ పేర్కొన్నారు.

## మహిళలకు చట్టసభల్లో అవకాశం ఇవ్వకపోతే ఎలా?: వెంకయ్య నాయుడు

విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం ఎంతో ముఖ్యమన్నారు." మనం ఎప్పుడూ సామ్రాజ్య వాదన చేయలేదు. కొన్ని దేశాల సామ్రాజ్య వాదన ధోరణి వల్లే యుద్ధాలు వస్తున్నాయి. రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. లక్షలాది కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకొని ఆలస్యం చేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో అవకాశం ఇవ్వకుండా ఉంటే ఎలా? బిల్లు ఇవాళ కాకపోతే.. రేపైనా అమల్లోకి వస్తుంది. ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు.

# పదేపదే వివాదాలేంటి?

వ్యక్తిగత ఘర్షణలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి' అని చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు వర్మతో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని... దాన్ని కోఆర్డినేషన్ కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాడా సమావేశం నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడంపై వర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వివాదం నెలకొంది. వర్మ, మాజీ ఎమ్మెల్యే దొరబాబుల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తెదేపా, జనసేన కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకున్న విషయం తెలిసిందే.

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య.. ఖర్గేకు ఈసీ నోటీసులు

ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ

మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు."నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపించారు.

# చైనీయులకు పర్యాటక వీసాల జారీని పునరుద్ధరించిన భారత్

అధికారుల సమాచారం ప్రకారం.. చైనా, హాంకాంగ్ పౌరులకు పర్యాటక వీసాలను జారీ చేయడం కోసం కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకొనేందుకు గతేడాది నుంచి ఆంక్షల సడలింపు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాల ఒప్పందంతో నేరుగా విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన కైలాస మానససరోవర్ యాత్రను కూడా తిరిగి ప్రారంభించారు.

## కొత్త పింఛన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. తొలి ప్రాధాన్యత వారికే!

మంజూరు చేస్తోంది. ఈ విధానంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 2.30 లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందాయి. అయితే, 60 ఏళ్లలోపు మగవారికి పింఛన్లు అందకపోవడంతో భర్త చనిపోయిన మహిళలకు వితంతు కోటాలో పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వితంతు పింఛన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దివ్యాంగుల కేటగిరీలో సుమారు లక్ష మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం దివ్యాంగుల కోటాలో 6.50 లక్షల మంది పింఛన్ తీసుకుంటుండగా, వారిలో దాదాపు లక్ష మంది అనర్హులు ఉన్నారని ప్రభుత్వం గుర్తించింది. సదరం సర్టిఫికెట్లలోని లోపాలను సరిదిద్ది, అనర్హులను ఏరివేసే ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు.ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలు, ఆరోగ్య పింఛన్లతో కలిపి మొత్తం 28 కేటగిరీలలో లబ్ధిదారులకు ప్రతినెలా పింఛన్లు పంపిణీ చేస్తోంది. కొత్త పింఛన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేటగిరీలలో కలిపి దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, నెలకు రూ.400 కోట్లు, ఏడాదికి రూ.4,800 కోట్ల మేర అదనపు భారం పడనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దశలవారీగా అర్హులకు పింఛన్లు అందించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

# భారత్, చైనాలపై వివాదాస్పద వ్యాఖ్యలను రీపోస్ట్ చేసిన ట్రంప్

భూమిపై ఉన్న మరో నరక కూపం నుంచి తమ పూర్తి కుటుంబాన్ని ఇక్కడికి తీసుకొస్తారు" అని సావేజ్ తన లేఖలో రాశారు.

అంతటితో ఆగకుండా భారత్, చైనా నుంచి వచ్చిన వలసదారులను "ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లు" అని అభివర్ణించారు. "ఈ దేశానికి మాఫియా కుటుంబాలు చేసిన నష్టం కంటే వీరే ఎక్కువ చేశారు. మన జెండాను అవమానించారు. మనల్ని దోచుకున్నారు" అంటూ తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. కాలిఫోర్నియాలోని టెక్ కంపెనీలలో భారతీయులు, చైనీయుల ఆధిపత్యం పెరిగిపోయిందని, శ్వేతజాతీయులకు ఉద్యోగాలు దొరకడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

ట్రంప్ ఈ లేఖను పోస్ట్ చేయడానికి ఒక రోజు ముందు, అమెరికా మినహా ప్రపంచంలో ఏ దేశంలోనూ పుట్టుకతో పౌరసత్వం ఇచ్చే విధానం లేదని ఓ ఇంటర్వ్యూలో తప్పుడు ప్రకటన చేశారు. వాస్తవానికి అమెరికా పొరుగు దేశాలైన కెనడా, మెక్సికో సహా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 36 దేశాల్లో ఆ గడ్డపై పుట్టిన వారికి పౌరసత్వం కల్పించే విధానం అమల్లో ఉంది. ఇప్పుడు సావేజ్ రాసిన జాత్యహంకార లేఖను ట్రంప్ స్వయంగా పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.

# చంపు.. దాచుకో.. దోచుకో.. ఇదే వైకాపా సిద్ధాంతం

చేద్దామనుకున్నారని విమర్శించారు. సొంత చిన్నాన్నను చంపించిన వారికి సాక్షులను చంపించడం పెద్ద విషయమా?అని వ్యాఖ్యానించారు. ఇటీవల హత్యకు గురైన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని సంధ్యారాణి ప్రశ్నించారు. పరామర్శకు వెళ్తే.. చొక్కా పట్టుకొని ప్రశ్నిస్తారన్న భయంతోనే వెళ్లట్లేదన్నారు. అమ్మను, అమరావతిని, ఆంధ్రప్రదేశ్‌ను జగన్ తప్ప ప్రజలంతా ఇష్టపడతారని చెప్పారు. జగన్ మానసిక వికలాంగుడు అని చాటుకునేందుకే మావిగన్ పేరు తెచ్చారని ఎద్దేవా చేశారు.

# జవ్వాజి విజయ భాస్కర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఒంగోలు పట్టణంలోని ప్రకాశం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు మార్కాపురం మండలం దరిమడుగు గ్రామానికి చెందిన జవ్వాజి విజయ భాస్కర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు విజయ భాస్కర్ రెడ్డిని పరామర్శించి డాక్టర్‌లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ప్రమాదకర మలుపుల వద్ద కాన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు

### ఎస్ఐ సైదుబాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 23)

మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డీఎస్పీ నాగరాజు సూచనలతో పెద్దారవీడు మండలంలోని ప్రమాదకర మలుపుల వద్ద కాన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు చేశారు. పెద్దారవీడు ఎస్ఐ ఎస్ఐ సైదుబాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యతో మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించడంతో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా రాత్రివేళల్లో ఇది డ్రైవర్లకు ఎంతో సహాయకరం. ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# వన్ టౌన్ సిఐగా వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)



ఒంగోలు ఒకటోవ పట్టణ సిఐ గా కే వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా వెంకటేశ్వరరావు వన్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐగా కె వెంకటేశ్వర్లు, తదితరులు చేసినా ఫలితం లేకుండా పోయింది. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు సిఐగా పని చేసిన నాగరాజును విఆర్ కు బదిలీ చేశారు.




# ఉలవపాడులో ఇండ్ల జాబితా, ఇండ్ల గణన పై శిక్షణ తరగతులు పూర్తి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)

మండల కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ నందు జనగణన 2027 ఫేస్ వన్ లో భాగంగా మూడవ బ్యాచ్ కి మూడవ రోజు ఫీల్డ్ ట్రైనర్ లు నియమించబడిన ఎన్యూమరేటర్‌లకు, సూపర్వైజర్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛార్జ్ ఆఫీసర్ అయిన తహశీల్దార్ ఏవి రవి శంకర్, అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ అయిన ఎంపిడిఓ సురేష్, ఏంఈఓ రమణయ్య, ఈఓపీఆర్డి శ్రీనివాసులు, ఏఎస్ఓ పుష్పలత పాల్గొని జనగణన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. నియమించబడిన ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్‌లు ప్రతీ ఒక్కరూ జనగణన మొదటి విడత భాగంలో ఇండ్ల జాబితా, ఇండ్ల గణనలో ఖచ్చితమైన గణాంకాలు సేకరించి ప్రగతి ప్రణాళికలలో భాగస్వాములు కావడం గర్వంగా భావించాలన్నారు. ప్రజలు ప్రతీ ఒక్కరు జనగణన కు సహరించాలని, అందరూ స్వీయ గణన లో పాల్గొనాలని తహశీల్దార్ ఏవి రవి శంకర్ తెలియజేశారు. ఫీల్డ్ ట్రైనర్ లను టెక్నికల్ టీమ్ అయిన విలేజ్ సర్వేయర్‌లు, కార్తీక్, రాజేష్ ఛార్జ్ ఆఫీసర్, అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్, ఏంఈఓ, ఈఓఆర్‌డి ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్‌లు ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.






ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
24.04.26 శుక్రవారం


# ప్రభుత్వం ఉద్యోగం పేరుతో మోసం

**బాధితురాలికి నేటికీ అందించిన ఒరిజనల్ సర్టిఫికేట్లు**
**డిజిటల్ రూపంలో రూ.1 లక్ష, మరో నాలుగు లక్షలు చేతికి**
**మధ్యవర్తిత్వం చేసిన దాసు**
**గూడూరి వినోద్ పై చర్యలు తీసుకుని**
**తనకు న్యాయం చేయాలని స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు కల్పన**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 23)**

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తాను అంటూ ఆశ చూపించి ఒక మహిళను మోసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పొదిలిలో ప్రభుత్వం ఉద్యోగం పేరిట సుమారు రూ.5 లక్షల మేర వసూలు చేయడంతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకుని మోసం చేసిన మోసగాడి పై పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌కు బాధితురాలు గురువారం లిఖిత పూర్వక ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే పొదిలి పట్టణానికి చెందిన కల్పనా అనే మహిళ ఏఎన్ఎం పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలో ఆమె భర్త స్నేహితుడైన దాసు అనే వ్యక్తి ద్వారా గూడూరి వినోద్ కుమార్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తనకు ఉన్న రాజకీయ పరిచయాలతో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు వినోద్. దీంతో కల్పన నుండి ఏఎన్ఎం, టెన్త్ క్లాస్ ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు అక్షరాలా రూ.5.04 లక్షలు నగదును తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవడంతో బాధితురాలు అడుగగా "వచ్చే నెల వస్తుంది.. ఆ పై నెల వస్తుంది అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సర్టిఫికేట్లు అయినా తిరిగి ఇచ్చేయమని అడిగితే రేపు, మాపు అంటూ తిప్పుతున్నాడని, పైగా ఫోన్ల ద్వారా తనకు గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయి అంటూ రాజకీయ పలుకబడి ఉందంటూ తన భర్తను భయపెడుతున్నాడని ఆమె మీడియా ముందు వాపోయారు. నమ్మిన వ్యక్తే మోసం చేయడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితురాలు, చివరకు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. తన సర్టిఫికేట్లు తనకు ఇప్పించి, మోసం చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ విషయం పై ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌ను వివరణ కోరగా బాధితురాలు కల్పన ఫిర్యాదు చేసిందని, విచారణ చేస్తున్నామని తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ చెల్లని రూపాయి

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు

- రాష్ట్రం నుండి పరిశ్రమలను తరిమికొట్టిన ఘనత జగన్ ది
- అన్నదాతలను ఆదుకుంటుంది కూటమి ప్రభుత్వం
- త్వరలో వెలుగొండకు జలాలు
- రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)**



మాజీ ముఖ్య మంత్రి జగన్ చెల్లని రూపాయి అని రాష్ట్ర రవాణా శాఖ, యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఒంగోలులోని రవాణాశాఖ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఓటమిపాలైన జగన్ రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై గత 20 నెలల కాలంగా ప్రతిరోజు ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. 2019లో ఈవీఎంల ద్వారా గెలిచిన జగన్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పదవిని అనుభవించి, 2023 ఎన్నికలలో ఓటమి పాలు అయిన తర్వాత ఈవీఎంలపై నిందలు వేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని పరిశ్రమలను తరిమి వేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. జాతీయ రహదారి వెంట ఈపాటికి పరిశ్రమలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి వరదలు వస్తే కనీసం నీళ్లలో అడుగుపెట్టని జగన్, నీళ్లలో దిగి ప్రజలకు సహాయ సహకారాలు అందించిన ఘనత చంద్రబాబుది అన్నారు. రాష్ట్రంలోని అన్నదాతల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో గత జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. చంద్రబాబు నాయుడు అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో తనవంతు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గోదావరి నీళ్లను, కృష్ణానదిలో కలిపి రాయలసీమ ప్రాంతానికి సాగునీరందిస్తామన్నారు. త్వరలో వెలుగొండ ప్రాజెక్టుకు కూడా నీరు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థానాలలో విజయాలు సాధిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# షెడ్యూలు తెగల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**రాష్ట్ర ఎస్టి కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డి**






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)**

షెడ్యూలు తెగల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో రాష్ట్ర ఎస్టి కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్‌రాజు, కమిషన్ సభ్యులు పి వెంకటప్ప, కాకి లక్ష్మి, కె మల్లేశ్వరరావు, కమిషన్ కార్యదర్శి కె సాంబయ్యలతో కలసి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలో షెడ్యూలు తెగల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, వారి సమస్యల పరిష్కార పురోగతి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. సమాజంలో పూర్తిగా వెనుకబడిన షెడ్యులు తెగల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఆ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు వారికి అందేలా సంబందిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంతేగాక ఎస్టీ వర్గాల నుండి వచ్చే ఫిర్యాదులను సానుభూతితో స్వీకరించడంతో పాటు వారి సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో (తరువాయి 4లో...)

# పీఎం రాహత్ ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స

**ఆర్థిక భారం లేకుండా ప్రాణరక్షణ చికిత్సకు ప్రభుత్వం భరోసా**
**వాహనాల ఫిట్నెస్‌లో రాజీపడం**
**మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)**

రోడ్డు ప్రమాదాల తర్వాత గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం ఎంతో కీలకమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్‌లతో కలిసి స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రమాద బాధితులకు 7 రోజుల పాటు ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుందని పేర్కొన్నారు. 112 అత్యవసర సేవలతో అనుసంధానం ద్వారా బాధితులను వేగంగా ఆసుపత్రులకు తరలించడం, పోలీసు, ఆసుపత్రుల సమన్వయం మెరుగుపడడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక డిజిటల్ వ్యవస్థల ద్వారా చికిత్స, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ చికిత్సలో అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించే, లేదా అంబులెన్స్‌కు సంబంధిత సమాచారం ఇచ్చే వారి పట్ల ( గుడ్ సమరిటేరియన్) కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా (తరువాయి 4లో...)






# రాగి తీగ కోసం కంత్రి గాళ్ళు దొంగాట

**వరస చోరీలతో అన్నదాతల బెంబేలు**
**రాగితీగ కోసం పరివర్తకాలు ధ్వంసం చేస్తున్న కేటుగాళ్లు**
**పెద్దారవీడు మండలం వరుస చోరీలు**
**పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు**
**నిద్రమత్తులో పోలీస్‌శాఖ**
**ఎస్ కొత్తపల్లి గ్రామంలో పరివర్తకాన్ని పగులగొట్టిన దుండగులు**

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 23)**

మండలంలో వరుస విద్యుత్తు పరివర్తకాల దొంగతనాలు అన్నదాతలను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. పోలీసు శాఖ నిద్ర మత్తులో ఉండటంతో రాగి తీగ కోసం కంత్రి గాళ్ళు దొంగాట ఆడుతున్నారు. పట్టుకోవాల్సిన పోలీసులు నిద్ర మత్తులో ఉండటంతో రాగి తీగ చోరీ చేసి పోలీసులకు సవాలు విసురుతున్నారు దొంగలు. రెండు రోజుల వ్యవధిలోనే నాలుగు విద్యుత్ పరివర్తకాలో ఉన్న రాగి తీగ కోసం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి దోచుకుపోయారు. వరుస చోరీలను పోలీసులు అరికట్టలేక పోవడంతో రైతులు విమర్శిస్తున్నారు.



**పోలీసులు గస్తీ తిరుగుతున్నా లాభం లేదు...**

మండల పరిధిలో కర్నూలు-గుంటూరు రహదారి, మార్కాపురం- శ్రీశైలం రహదారి, అమరావతి-అనంతపురం జాతీయ రహదారుల్లో రాత్రిపూట పోలీసులు గస్తీ నిర్వహిస్తుంటారు. అయినప్పటికీ దొంగలు ఈ రహదారి పక్కన ఉన్న పొలాల్లోనే పరివర్తకాలను ధ్వంసం చేస్తూ వారికి సవాల్ విసురుతున్నారు. (తరువాయి 4లో...)

## శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23) ఉలవపాడులోని శ్రీ సాయి హై స్కూల్లో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6, 7, 8 తరగతుల విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు ఘనంగా అందించడం జరిగింది. 6వ తరగతిలో జి అక్షర, 7వ తరగతిలో వి ధృతి, 8వ తరగతిలో నేహా శ్రీ లు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, వారికి మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక అందజేశారు. విద్యార్థులు తమ కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో మంచి ఫలితాలు సాధించారని, విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలు చేరుకోవాలంటే ఇదే విధంగా కృషి కొనసాగించాలన్నారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి, వారి విజయానికి కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 23)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక సమగ్రశిక్షాభియాన్ విభాగంలో పనిచేస్తున్న సీఆర్ఎం టీచర్లు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు సుదీర్ఘకాలం నుండి విధులు నిర్వహిస్తున్నారు. వీరు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పలుసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి వారి సమస్యలకు పరిష్కార మార్గం కలగలేదని కోరుతూ మరల గురువారం సీఆర్ఎం టీచర్స్ యూనియన్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు గోసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తర్లుపాడు ఎంఈఓ 2 అచ్యుత సుబ్బారావుకు వారి సమస్యలతో కూడిన డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా యూనియన్ అధ్యక్షుడు గోసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఆర్ఎంఉద్యోగులుగా విధులలో చేరిన నాటి నుండి నేటి వరకు ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించలేదన్నారు. నేటి కూటమి ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూన్నామ్మన్నారు. పలు డిమాండ్లను ప్రస్తావించడం కూడా జరిగిందన్నారు. సమగ్రశిక్షలో పని చేస్తున్న సీఆర్ఎం టీచర్లు, కాంట్రాక్టు, అవట్‌సోర్సింగ్, సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేయాలని, అర్హులైన వారందరికీ మినిమమ్, టైమ్స్కేల్, కల్పించాలనితమడి మాండ్లు నెరవేరని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. మే 15వ తేదీన సీఆర్ఎం సిబ్బంది అందరూ తమ కుటుంబసభ్యులతో కలిసి విజయవాడలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నివాసం వరకు పాదయాత్ర చేపట్టి భారీ నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు.

# పీఎం రాహత్ ప్రమాద బాధితులకు
# రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స







ఆలోచించిందని, వీరికి ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈ విధమైన సహాయం చేసే వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.

**ఉల్లంఘనల పై ఉక్కుపాదమే**

రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా, పోలీసు, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు అగ్ని చెలరేగి ప్రాణ నష్టం ఎక్కువగా ఉంటోందన్నారు. ఇలాంటి వాటిపై ఉన్నత స్థాయిలో నివేదికలు తెప్పించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత 20 రోజుల్లో సుమారు 12 వేల తనిఖీలు చేపట్టి 46 బస్సులను సీజ్ చేశామన్నారు. ఈ ప్రభుత్వానికి ఆదాయ రాబడి కంటే ప్రయాణికుడి ప్రాణమే అత్యంత ముఖ్యమన్నారు. 400 - 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించే కాంట్రాక్టు క్యారియర్ బస్సులలో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. 2022 తర్వాత వచ్చిన బస్సులు కొత్త సాంకేతికత ఆధారంగా నడుస్తున్నాయని, వీటిల్లో ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉంటున్నాయి అన్నారు. 2022 అంటే ముందు వచ్చిన బస్సులకు కూడా ఈ విధంగా భద్రతాపరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించామన్నారు. మన రాష్ట్రం నుంచి ప్రైవేటు బస్సులను ఆపరేట్ చేసే యజమానులు తప్పనిసరిగా మన రాష్ట్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇక్కడ కూడా టాక్స్ తగ్గిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదన ఇప్పటికే ముఖ్యమంత్రికి సమర్పించామన్నారు. ప్రైవేటు ఆపరేటర్లు కూడా రిజిస్ట్రేషన్ లను స్థానికంగా ఉండేలా మూడు నెలల్లోగా మార్చుకుంటామని చెప్పినట్లు మంత్రి తెలిపారు. వాహనాల ఫిట్నెస్ విషయంలో మాత్రం రవాణా శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్ల వలన ప్రమాదాలు జరగకుండా వాహనాల యజమానులు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. లారీలలో ఓవర్ లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు సహాయం చేయడంతో పాటు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది అన్నారు. రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. వాహనదారులు కూడా చట్టాలు, నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని డ్రైవింగ్ సమయంలో మితిమీరిన వేగం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రమాద బాధితులకు సహాయం చేయడంలో ప్రజలు వెనకంజ వేయరాదని ఆయన సూచించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు రవాణా చట్టాలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరూ విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. పీఎం రాహత్ చాలా మంచి పథకం అని, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన పేదలకు మెరుగైన వైద్యం అందటంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శివరాం ప్రసాద్, డిటిసి సుశీల, ఎన్టీఆర్ వైద్య భరోసా జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, రోడ్లు భవనాల శాఖ ఈఈ గోపీ నాయక్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను డిటిసి సుశీల వివరించారు.

## షెడ్యూలు తెగల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఉన్న ఎస్టి అట్రాసిటీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు నిబంధనల మేరకు వారికి రావాల్సిన నష్టపరిహారం సత్వరం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దళితులకు భూమి, ఆర్థిక లేదా సామాజిక పరంగా ఏ సమస్య ఎదురైనా అది అట్రాసిటీ కిందకే వస్తుంది. వారికి రక్షణగా ఎస్టి కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఎస్టిల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు కచ్చితంగా వారికే అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అదేవిధంగా ఎస్టిల పెండింగ్ సమస్యల గురించి వివరిస్తూ, ఎస్టిలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవలే ఒంగోలు నగరంలోని నక్కలోళ్ళ నివేసన స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు వారికి ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌కి సంబంధించి నమోదైన కేసుల వివరాలు, పోలీస్‌శాఖ నుంచి తీసుకున్న చర్యలు వివరిస్తూ ఎక్కడైనా ఎస్‌సి, ఎస్‌టి లపై దాడులు జరిగితే పోలీసు శాఖ వెంటనే స్పందించి సత్వరం వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమవేశంలో వివిధ ఎస్టి సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను ఎస్టి కమీషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా, ఛైర్మన్ స్పందిస్తూ ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ ఎస్టీ సంఘాల ప్రజల నుండి కమీషన్ ఛైర్మన్‌కు అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, అద్దంకి ఆర్‌డిఓలు లక్ష్మి ప్రసన్న, జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ ఎస్టీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత**

**ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి**

**చెత్త పై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే**

**సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు**

**గ్రామాల అభివృద్ధి పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త సేకరణ డబ్బాలు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మంత్రి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బందికి రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలలలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రాలకు జీతాలను సకాలంలో అందించాలని అధికారులకు మంత్రి సూచించారు.




## రాగి తీగ కోసం కంత్రి గాళ్ళు దొంగాట

**ఇవిగో సంఘటనలు...**

బుధవారం రాత్రి ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన శివ కృష్ణారెడ్డి, దేవరాజు గట్టు గ్రామానికి చెందిన బట్టగిరి నారాయణరెడ్డి కి చెందిన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు చోరీ చేయడం జరిగింది. పెద్దరవీడు మండల కేంద్రంలో మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరీ చేశారు. సోమవారం బద్వీడు చెర్లోపల్లిలో ఓ ఇద్దరు రైతుకు సంబంధించిన సోలార్ పెట్టే తీగలు, పరివర్తకాలను ధ్వంసం చేశారు. పది రోజుల వ్యవధిలోనే పది పరివర్తకాల్లోని రాగి తీగను చోరీ చేశారు. రవాణాకు వీలుగా ఉంటుందని హైవే పక్కనే ఉన్న పొలాలనే ఎంపిక చేసుకుంటున్నారు.

**ఇలా ఫిర్యాదు చేయండి...**

పరివర్తకాలు ధ్వంసం అయిన వెంటనే రైతులు ముందుగా విద్యుత్తు లైన్‌మెన్‌కు సమాచారం అందించాలి. అనంతరం ఏఈ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలి. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. వారు ఇచ్చిన ఎఫ్ఐఆర్ ప్రకారం విద్యుత్తు అధికారులు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపితే నూతనంగా పరివర్తకం మంజూరు చేస్తారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సైదుబాబు ఈ వరుస దొంగతనాల పై ప్రత్యేక దృష్టి సారించి దొంగలను పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మంత్రి రవికుమార్ సహకారంతో రోడ్లకు మరమ్మత్తులు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 23)

మండలంలోని అనమనమూరు గ్రామంలో ఈనెల 26వ తేదీన అంకమ్మ తల్లి గుడి ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత ఆర్భాటంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి రోడ్లకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మరమ్మత్తులు చేపట్టినట్లు సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జంపు హరిబాబు తెలియజేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంత్రి సహకారంతో రోడ్లకు మోక్షం కలిగిందని అన్నారు. గ్రామ అభివృద్ధికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తమ గ్రామమంతా మంత్రి రవికుమార్ కు రుణపడి ఉంటుందని జంపు హరిబాబు తెలియజేశారు.

# జనభా గణనకు ప్రజలందరూ సహకరించాలి




## తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 23)

భారత ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు జనభా గణన-2027 ప్రక్రియపై ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు మూడు రోజుల పాటు సమగ్ర శిక్షణా కార్యక్రమం గురువారం గిద్దలూరులోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మండల తహసిల్దార్ (ఛార్జ్ ఆఫీసర్) ఆంజనేయ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2027 జనభా గణన దేశంలోనే మొట్ట మొదటి పూర్తిస్థాయి డిజిటల్ సెన్సస్ అని, దీనిని అత్యంత ఖచ్చి తత్వంతో నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. శిక్షణలోని ప్రధానాంశాలను వివరిస్తూ డిజిటల్ "హౌస్ లిస్టింగ్ ఆప ˇరేషన్స" మొబైల్ యాప్ వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. డేటాను ఆన్లైన్లో నమోదు అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. గృహ గణనలో భాగంగా ఇంటి పరిస్థితి, ఇంట్లోని వసతులు, ఆస్తుల వివరాలను సేకరించే 34 రకాల ప్రశ్నలపై వివరణ ఇచ్చారు. స్వీయ గణన ప్రజలు తమ వివరాలను తామే ఆన్లైన్లో నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన' విధానం గురించి సిబ్బందికి వివరించారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా వివరాలు సేకరించాలని సూచించారు. సూపర్వైజర్లు అందరూ తమ పరిధిలోని ఫీల్డ్ వర్క ను హెచ్‌యలఓ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ పనిని ఖచ్చితత్వంతో చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు సమర్థవంతంగా నిర్వహించిన మాస్టర్ ట్రైనీలు డాక్టర్ మెుద్రి. పిచ్చయ్య, యం. బాల గురవయ్య, రామచంద్రా రెడ్డి లను అభినందించి దుశ్శాలువతో, గిఫ్ట్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర రావు, మండల అసిస్టెంట్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్ ఎం.డి ఫరీదా, రెవిన్యూ సిబ్బంది పాల్గొని శిక్షణ తరగతులు సజావుగా జరగడానికి సహకరించారు. జనభా గణన 2027 విజయవంతం కావడానికి గిద్దలూరు మండల ప్రజలు తమ వద్దకు వచ్చే అధికారులకు సరైన సమాచారం అందించి సహకరించాలని మండల తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి కోరారు.

# అకడమిక్ క్యాలెండర్ నిర్వహణ విజయవంతం





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 23)

మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కె మౌలాలి సారథ్యంలో 2025-26 అకడమిక్ క్యాలెండర్, నిర్వహణ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కె మౌలాలి మాట్లాడుతూ క్యాలెండర్ ప్రకారం విద్యా కార్యక్రమాలు, లెర్నింగ్ అవుట్ కం, నో బ్యాగ్డే, ముఖ్యమైన దినోత్సవాలలో జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, టీచింగ్ ఎట్, రైట్, లెవెల్, విద్యార్థులకు సమగ్ర సమాచారంతో కూడిన గుణాత్మక విద్యా కార్యక్రమాలతో పాటు లిప్టిక్, ప్రోగ్రెస్ కార్డ్సలను పిల్లలకు అందజేసి 2025-26 అకడమిక్ క్యాలెండర్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అంతేకాక ఈ ఏడాది గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన 7 మంది విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ రాబోయే విద్యా సంవత్సరం మరింత పట్టుదలతో, మంచి క్రమశిక్షణతో, ఏకాగ్రత వహించి ఉత్సాహభరితంగా విద్యార్థినీ, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలతో చక్కగా చదువుకొని, పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలు, సూక్తులను నేర్చుకొని, మనసంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ వినయ విధేయతలతో సమాజంలో మంచి గౌరవ ప్రతిపత్తులను పొందుతూ, బాధ్యతాయుతంగా సత్ప్రవర్తనతో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్న వినూత్న విద్యాభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకొని ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర ప్రభుత్వానికి, కన్నతల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి ఆదర్శంగా నివాలని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి వివరించడం జరిగింది. అంతే కాక పైన తెలిపిన నియమాలన్నింటినీ విద్యార్థులందరూ తూచా తప్పకుండా పాటించి అందరూ ఉన్నత స్థాయికి ఎదిగి మీ భవిష్యత్తుకు మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టుకు భూములిచ్చిన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూస్తాం


## రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)

సోలార్ ప్రాజెక్ట్ కి భూములు ఇచ్చిన ప్రతి ఒక్కగిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు తప్పకుండా అందేలా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఉలవపాడు మండలం మర్రిచెట్టు సంఘం, ఆకుతోట సంఘం గ్రామాలలో ఆయన పర్యటించి గిరిజనుల నుండి సమస్యలు విని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మర్రిచెట్టు సంఘం గిరిజన ప్రజలు గత 40 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నారని ,వారికి ఇప్పటికీ ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, వర్షాలు పడితే ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం స్మశాన వాటిక కూడా లేదని ఎవరన్న చనిపోతే అప్పుడు వారు పడే బాధ వర్ణాతీతం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు కూడా ఇచ్చామని, పరిహారం, నివాసం తోపాటు ఉపాధి కూడా కల్పించాలని వారు కోరారని అధికారులు ఈ విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. ఆకుతోట సంఘం గ్రామాలలో కూడా గిరిజన సమస్యలు విన్నారు. వారు కూడా స్మశాన వాటిక, సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చారు. ఆధార్ కార్డులు లేకపోవటం వంటి సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ రోజు వచ్చిన అర్జీలు విని సమస్యలు పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించేలా చూస్తామని, కానీ పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, కాకి లక్ష్మి, పి వెంకటప్ప, డిప్యూటీ డైరెక్టర్ కట్టా సాంబయ్య, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి వరలక్ష్మి, ఇతర అధికారులు, గిరిజన జాతుల సంఘ నాయకులు పాల్గొన్నారు.









# యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా పెట్టాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)

యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. గురువారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి ఎరువుల సరఫరా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో యూరియా లభ్యత, వినియోగం తీరును జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో పెరల్ డిస్టలరీస్, భగీరథ కెమికల్స్ పరిశ్రమలు ఉన్నప్పటికీ వాటి ఉత్పత్తుల ప్రక్రియలో సబ్సిడీ యూరియాను వినియోగించడం లేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వ్యవసాయానికి పూర్తిస్థాయిలో యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. కేవలం వ్యవసాయ అవసరాలకే వీటిని వినియోగించేలా చూడాలన్నారు. ఈ దిశగా ఎరువుల దుకాణాలపై నిఘా పెట్టాలని, రోజువారీ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అక్రమ నిల్వలు లేకుండా యూరియా విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు దుకాణదారులు ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసేలా పర్యవేక్షించాలని చెప్పారు. పోలీసులు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా సరిహద్దుల గుండా అక్రమ రవాణా జరగకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, డీఎస్ఓ పద్మశ్రీ, రెవిన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగల్ క్లబ్ డ్రగ్స్ ఫ్రీ ఇన్స్టిట్యూషన్ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుజాత అధ్యక్షతన ఇంగ్లీష్ విభాగ అధ్యాపకులు డాక్టర్. ఈ. శివప్రసాన్నకుమార్, ఈగల్ క్లబ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ డ్రగ్ ఫ్రీ ఇన్స్టిట్యూషన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుజాత ఈ కళాశాలకు డ్రగ్స్‌కు విద్యార్థిని, విద్యార్థులు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, అధ్యాపకేతర, విద్యార్థిని, విద్యార్థుల చేత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇంగ్లీష్ అధ్యాపకులు మాట్లాడుతూ మీ చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్న చూసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని మాట్లాడారు. హిస్టరీ అధ్యాపకులు ఆధ్వర్యంలో ఊరేగింపుగా విద్యార్థిని, విద్యార్థులను తీసుకొని, ఉలవపాడు గ్రామ ప్రజల ఇండ్లకు వెళ్లి,వారిలో అవేర్నెస్ పెంచుతూ, డ్రగ్స్ వాడరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 23)

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. రోగులకు వడ్డిస్తున్న భోజనాన్ని దగ్గరుండి పరిశీలించిన ఆయన, దాని నాణ్యతపై అసహనం వ్యక్తం చేశారు. భోజనం ప్లేటును చేత్తో పట్టుకుని, నాణ్యత లేని ఆహారాన్ని వడ్డిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన ప్రశ్నించారు. రోగులకు మెరుగైన, పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించడం బాధ్యత. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు.

# చెన్నుపాడు, కోటపాడులో పోషణ పక్వాడ పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 23)

మండలంలోని చెన్నిపాడు, కోటపాడు పరిధిలో ఐసిడిఎస్ సూపర్ వైజర్, రిజ్వానా ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఆటపాటలతోకూడిన విద్య అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యాంగా ఎదుగుతారు, పోషకాలు బయటకు వెళ్లకుండా వండే విధానం గురించి, 1000 డేస్ గురించి, శ్రీ జీవితపు మొదటి ఆరు సంవత్సరాలలో పిల్లల మెదడును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్ నుండి విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టెడ్ బై టాటా ట్రస్ట్ భాస్కరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ జై రావు, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మీపార్వతి, అంగన్‌వాడీలు, పోలమ్మ, సత్యవతి, వసంత, ఉష, సుశీల, ఆశా వర్కర్ షేక్ అమ్మాజీ, గర్భవతులు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు

### ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఒంగోలు నగరంలో ట్రాఫిక్ సమస్య తల ఎత్తకుండా చర్యలు తీసుకుంటామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య అన్నారు. ఒంగోలు ట్రాఫిక్కు ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి అనంతరం మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను తలెత్తకుండా చూస్తామని అన్నారు. ట్రాఫిక్ సమస్య ఎక్కడైనా ఇబ్బంది కలిగితే ప్రజలు తక్షణం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతలతో పాటు ట్రాఫిక్ నివారణకు ప్రత్యేకమైన కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ హాజరత్తయ్యను ఎస్ఐలు మాలాద్రి, శివప్రసాద్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వినోద్, కోటయ్య, తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 23)

మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం హనుమంతునిపాడు నందు 6,7,8 తరగతుల విద్యార్థులు వృత్తి విద్యా విజ్ఞాన విహార యాత్రలో భాగంగా కనిగిరి పైప్ ఇండస్ట్రియల్ను సందర్శించారు. పాఠ్యాంశాలకు అనుసంధానంగా ప్రాయోగిక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ నిర్వాహకులు ముడి పదార్థాల స్వీకరణ నుంచి తుది ఉత్పత్తి సిద్ధం చేసేవరకు జరిగే ప్రతి దశను వివరించారు. పైపుల రూపకల్పనలో నాణ్యతా ప్రమాణాల పరిశీలన, భద్రతా చర్యలు, యంత్రాల పనితీరు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. విద్యార్థులు యంత్రాలను సమీపంగా పరిశీలించి, అవి పని చేసే విధానాన్ని గ్రహించారు. చిన్న, పెద్ద పైపుల తయారీ విధానము, వాటి ఉపయోగాలను అవగాహన చేసుకున్నారు. అనంతరం అక్కడి కార్మికులతో ముచ్చటించి వారి అనుభవాలు, సూచనలు తెలుసుకున్నారు. పరిశ్రమల పనితీరు, వృత్తి అవకాశాలపై అవగాహన పొందిన విద్యార్థులు ఈ యాత్ర తమకు వినూత్న అనుభవము అని తెలిపారు. విద్యాలయ ఎస్ఓ తాటికొండ అంజమ్మ మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులలో వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించడమే కాక భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయని తెలియజేశారు. వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు శివలక్ష్మి విజ్ఞాన విహారయాత్ర ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న కోల్డ్ స్టోరేజ్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 23)



మండలంలోని చెన్నుపాడు అడ్డరోడ్డు సమీపంలో 30 కోట్ల రూపాయలతో ముళ్ళమూరి నితీష్ చౌదరి నూతనంగా వారాహి దేవి కోల్డ్ స్టోరేజ్ భూమి పూజా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కోల్డ్ స్టోరేజ్ పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలలో, మండలాలలో ఉన్న రైతులకు పొగాకుబేళ్లు, మిర్చి, మినుము, సెనగ, కంది పెట్టుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. రైతులు పండించిన పొగాకబేళ్లు తీసుకొని పక్క మండలాల ఉన్న కోల్డ్ స్టోరేజ్లో నిల్వ ఉంచుతున్నారు. ఈ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తయితే మండలంలోని రైతులకు మేలు జరుగుతుందని చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు అనుకుంటున్నారు.

# ఉన్నతికి ఊతం ఊరిబడి

# ఊరి బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి బాలకోటయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై సంయుక్తంగా పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం- ఊరిబడిని కాపాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం, కారుమంచి మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని గ్రామంలో రెండవ విడత ప్రచారంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి బాలకోటయ్య ఆధ్వర్యంలో స్టూడెంట్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,అబ్దుల్ హై మాట్లాడుతూ ప్రభుత్వ బడులు విద్యార్థి మేధో మదన వికాసానికి బాటలు వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడంతోపాటు, ఆటుపోట్లను ఎదుర్కొనే మనోధైర్యాన్ని కూడా కలిగి ఉంటారని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఉన్న ప్రభుత్వ బడులను రక్షించుకోకపోతే భవిష్యత్తు అంధకారంగా తయారవుతుందని తెలిపారు. బడిఈడు కలిగిన పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. కారుమంచి గ్రామంలో ఇంతకుముందు డోర్ టు డోర్ స్టూడెంట్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది మరల రెండవసారి విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల చివరి పని దినం రోజున కలవడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి బాలకోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి క్వాలిటీ గల స్కూల్ బ్యాగులు మూడు జతల యూనిఫామ్ టెస్ట్ బుక్స్, బూట్లు, బెల్టు, టైలు మొదలైన విద్యార్థుల కిట్టు మొత్తం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఇక్కడ



బోధించే ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డీఎస్సీ ద్వారా సెలక్ట్ అయిన మెరికెలాంటి ఉపాధ్యాయులని వీరు సైకాలజీ, మెథడాలజీ, పాఠశాల విద్య, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, పెడగాగి, సైన్స్, లెక్కలు, సోషల్, తెలుగు, ఇంగ్లీష్ అన్ని సబ్జెక్టులలో మంచి ప్రావీణ్యం గల ఉపాధ్యాయులని వీరు విద్యార్థికి స్థాయికి తగ్గట్టుగా విద్యార్థుల ఐక్యూ బట్టి వారి స్థాయికి దిగి వారికి బోధన చేస్తారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యా సంవత్సరంలో అనేక సందర్భాల్లో వృత్యాంతర శిక్షణ, ట్రైనింగ్ క్లాసులు పెట్టి వారిని ప్రస్తుత సమాజానికి అనుగుణంగా తర్ఫీదు ఇచ్చి ఆ తర్వాత విద్యార్థులకు బోధన చేయించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి మంచి క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల చేత బోధన చేయబడుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించి ఊరిబడిని కాపాడాలని తెలియజేశారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పి కుమారి, ఎన్ గాయత్రీ దేవి, డి లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.







# ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయని పోలీస్ అధికారులపై కేసులు నమోదు చేయాలి

## ఎస్టీల భూములకు పట్టాలు ఇవ్వాలి

## ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డికి దళిత నేత నీలం ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)



ఎస్సీ, ఎస్టీ కేసులు రిజిస్టర్ చేయని పోలీసు అధికారుల పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అమెండ్మెంట్ యాక్ట్ 2015 ప్రకారం ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులను ఎటువంటి విచారణ జరపకుండానే కేసులు నమోదు చేయాలని భారత ప్రభుత్వం చట్టపరంగా ఆదేశించిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై దాడులు జరిగిన భూములు ఆక్రమణకు గురైన పోలీసు అధికారులు ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయటం లేదన్నారు. కేసు నమోదు చేయవలసి వస్తే ప్రతి కేసుకు కౌంటర్ కేసు పెడుతున్నారన్నారు. కేసులు నమోదైన రెండు నెలలలో చార్జ్ షీట్ ఫైల్ చేయవలసి ఉంటే సంవత్సరం అయినా డీఎస్పీ లు ఛార్జ్ షీట్ ఫైల్ చేయటం లేదన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు కలెక్టరేట్ కోరిన బాధితుల రిపోర్టులు పంపకుండా కొర్రీలు వేస్తున్నారన్నారు. సకాలంలో ఎస్సీ ఎస్టీ బాధితులకు రిలీఫ్ అందటం లేదన్నారు. తాళ్లూరు మండలం చింతలపాలెంలో ప్రభుత్వ భూముల్ని భూములున్న అగ్రకుల భూస్వాములు ఆక్రమించి 60 ఎకరాలు చేసుకుంటున్నారు అన్నారు. కానీ ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన భూమిలేని పేదలు తలా అరాకరం చొప్పున సాగు చేసుకుంటుంటే 2021వ సంవత్సరంలో అప్పటి వైసిపి అగ్రకులనాయకులు చేయగా క్రైమ్ నెంబర్ 155/21 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదయిందన్నారు. దీని పై మరల అగ్రకుల భూస్వాములతో కుమ్మక్కైన తాళ్లూరు ఎస్పై దర్శి డిఎస్పి బాధితులపై కౌంటర్ కేసు బనాయించారన్నారు. మరలా తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 జనవరిలో మరల వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠా ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్నా సజ్జ పంటను ట్రాక్టర్లతో దున్నించి దాడి చేశారన్నారు. ఈ ఘటన పోలీసులు నమోదు చేయకపోవడంతో జాతీయ ఎస్టి కమిషన్నుకు తాము ఫిర్యాదు చేయటంతో అప్పటి ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ తప్పనిసరి పరిస్థితుల్లో క్రైమ్ నెంబర్ 3/25 ఎస్సీ ఎస్టీ కేసుగా తాళ్లూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారన్నారు. కానీ అప్పటి దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ వైసిపి భూస్వాములతో కుమ్మక్కై 13 మంది ఎస్సీ ఎస్టీ సాక్షులు చెప్పిన గాని కేసును ఫాల్స్ చేశారన్నారు. కావున జిల్లా కలెక్టర్ మరియు లేక ఎస్టి కమిషన్ చైర్మన్గా అధికారాన్ని ఉపయోగించి ఈ కేసును మరల ప్రస్తుత దర్శి డిఎస్పి బాలమురళి ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్నచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో ఎస్టీలపై జరిగిన దాడులు రెవెన్యూ పోలీస్ అధికారుల అలసత్వంపై ఫిర్యాదు చేశారు. ఎస్టి కమిషన్ చైర్మన్ పక్కనే ఉన్న జిల్లా కలెక్టర్ రాజాబాబు ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నిస్తున్నామని త్వరలోనే ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారానికి నెలకు ఒక ప్రత్యేకమైన రోజు కేటాయిస్తామని తెలిపారు. ఎస్టి కమిషన్ చైర్మన్ కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కార్యదర్శి కాకుమాను రవి యానాది పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ పోలా జీవరత్నం, మాదిగ భూ పోరాట సమితి కన్వీనర్ బొమ్మల వంశీ, దళిత సమతా సభ కన్వీనర్ మేడికొండ మురళి, ఎస్టి కులాలకు చెందిన బాధితులు ఉన్నారు.

# అంగన్వాడీ వేతనాలు పెంచాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఎమ్మెల్యేలకు అంగన్వాడీలకు వెంటనే వేతనాలు పెంచాలని, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, హెల్పర్స్ ప్రమోషన్ జీవో సవరించాలని, మిగిలిన మినీలను మెయిన్ చేయాలన్నారు. ఈ డిమాండ్లతో కూడని వినతిపత్రం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శి, జిల్లా ఆఫీస్ బేరర్ కెవి సుబ్బమ్మ, పద్మావతి, శ్యామల, కృష్ణవేణి, అరుణ, నాగ, అంజలి, శ్రీదేవి, ఉమాదేవి, భువన, సృజనకుమారి, అంగన్వాడీ సోదరీమణులు అందరూ పాల్గొన్నారు.

# ప్రమాద మలుపుల పై ప్రత్యేక దృష్టి

## గ్రామీణ ఎస్ఐ వి వేమన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 23)

మార్కాపురం మండలం కోమటికుంట జంక్షన్ వద్ద గురువారం కుంభాకార దర్పణాలను రూరల్ ఎస్ఐ వి వేమన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో భద్రతను మెరుగుపరచేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న మలుపులు, జంక్షన్లు, టీ- జంక్షన్, వై- జంక్షన్, యూటర్న్ వంటి విజిబిలిటీ తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి దర్పణాలను అమరుస్తున్నట్లు తెలియజేశారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటిస్తూ వెళ్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### లైన్స్ క్లబ్, ఉపాస్ హాస్పటల్ ఏర్పాటు చేసిన

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

లయన్స్ క్లబ్, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన చలివేంద్రాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ప్రజల యొక్క దాహార్తి తీర్చడానికి ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఈ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని నిర్మించడం చాలా ఆనందదాయక విషయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలియజేశారు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చర్చి సెంటర్లోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రాంగణంలో ఈ చలివేంద్రాన్ని పెట్టడం జరిగిందని , ఒకే రోజు దాదాపు 1500 మంది మంచినీరు త్రాగే విధంగా సామర్థ్యం కలిగిన వసతిని ఏర్పాటు చేశామని, అలాగే 500 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉమాపతి చౌదరి తెలియజేశారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విరివిగా వైద్య శిబిరాలు, చలివేంద్రాలు నిర్వహిస్తూ పేద , మధ్యతరగతి ప్రజలకు తన వంతుగా సామాజిక సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జాగ్రత్తగా ఉండాలి అని, శరీరం డిహైడ్రేషన్ అవ్వకుండా తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు , నిమ్మరసం తీసుకోవాలి అని సూపర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చావల ప్రకాష్ తెలియజేశారు. ఇంటిలోనే ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అని తెలియజేశారు. ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో తేలికపాటి కాటన్ దుస్తులు ధరించి, ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ కాపా అనిల్ కుమార్ తెలియజేశారు. వడదెబ్బకు గురైనప్పుడు శరీరంలోని లవణాలు తగ్గి నిర్జలీకరణ స్థితి ఏర్పడి నీరసం, తలనొప్పి, వాంతులు, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండటం వంటి లక్షణాలు ఏర్పడి పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలో వెళ్లే అవకాశం ఉందని ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పోకూరి శ్రీనివాస్ తెలియజేశారు. కాబట్టి ప్రజలు ఎండలో తిరిగేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాస్ డాక్టర్లు డాక్టర్ ఎన్ పవన్ కుమార్, డాక్టర్ రాధా, డాక్టర్ పవన్, డాక్టర్ అల్లాడి సాత్విక్, డాక్టర్ లీనా, జనరల్ మేనేజర్ ఆనంద్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, లైన్స్ క్లబ్ సభ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.







# శతాధిక వసంతాల విద్యా వనంలో ఘనంగా భారత జనగణన పై బహుమతుల ప్రదానోత్సవం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 23 )


స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కె చిరంజీవి, మార్కాపురం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి యం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా భారత జనగణన పై జరిగిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ తదితర విభాగాలలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పథకాలు, బహుమతులను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం మండల తహసిల్దార్ కె చిరంజీవి మాట్లాడుతూ భారత జనగణన-2027 అనేది పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లకి శిక్షణ కార్యక్రమాలు ముగిశాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగణన పై వివిధ అంశాల్లో వ్యాసరచన, డిబేట్, క్విజ్ విభాగాలలో పోటీలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల్లో జనగణన పై అవగాహన పెంపొందించడంలో భాగంగా జరిగిన వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి టివి హరికృష్ణ, రెండవ బహుమతి ఎస్కె ఉస్మాన్ , మూడో బహుమతి సిహెచ్ శివలక్ష్మిరెడ్డి, వక్తృత్వ పోటీల్లో మొదటి బహుమతి యం భాను సాకేత్, రెండవ బహుమతి టివి హరికృష్ణ, మూడో బహుమతి ఎస్కె ఉస్మాన్, క్విజ్ పోటీలలో టివి హరికృష్ణ మొదటి బహుమతి, యం భాను సాకేత్ రెండో బహుమతి, ఎన్‌వికె శివకుమార్ మూడో బహుమతి గెలుపొందడం జరిగింది. వీరికి పథకాలను, సర్టిఫికెట్లను అందజేసి, ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి యం శ్రీనివాసులు మాట్లాడుతూ జనగణన యొక్క ముఖ్య ఉద్దేశం 2047 నాటికి భారతదేశాన్ని, వికసిత్ భారత్‌గా మార్చడమే అని, జనగణనలో ప్రతి ఒక్కరు వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భారత జనగణన-2027 వలన భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడంలో మహిళలు, పురుషుల సమాన భాగస్వామ్యానికి సంకేతాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టుదల దీక్షకు మారుపేరు మహర్షి భగీరథుడు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

పట్టుదల దీక్షకు మారుపేరు మహర్షి భగీరథుడు అని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఒంగోలులోనీ కేశవ స్వామి పేటలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాజాబాబు, పలు సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు, మీడియాతో మాట్లాడుతూ, గంగను దీని నుంచి భూమికి దింపిన మహనీయుడు భగీరథుడని, మనం ఏదైనా ప్రయత్నం చేసేటప్పుడు దానిని భగీరథ ప్రయత్నంతో పోల్చడం మనందరికీ ఆనవాయితీ అని అన్నారు. మానవుడు పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమిఉండదని నిరూపించిన మహనీయులు మహర్షి భాగీరథుడని, ఆయన పట్టుదలను త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నిర్మల జ్యోతి, ప్రకాశం జిల్లా సాగర, ఉప్పర అధ్యక్షులు జూటూరి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జలశ్రీ మురళీకృష్ణ, ఒంగోలు నగర అధ్యక్షులు రెడ్డి పరమేశ్వరావు, కార్యదర్శి కర్ణాటి వేణు, కాశీవిశ్వేశ్వరస్వామి గుడి చైర్మన్ తూము సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ పప్పు శ్రీనివాసరావు, 27వ డివిజన్ అధ్యక్షుడు తూము రాజేష్, బూత్ ఇన్‌ఛార్జి తాటిశెట్టి ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ జూటూరి శ్రీనివాస్, డివిజన్ పరిధిలో మహిళలు, నాయకులు పాపు శ్రీను, పాలూరి వెంకటేశ్వర్లు, తుము సుబ్బారావు, దండూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## 22ఏ భూముల పై ప్రత్యేక దృష్టి పెట్టాం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)

రెవెన్యూ సమస్యలు, ముఖ్యంగా నిషేధిత 22 (ఏ) భూముల పై ప్రత్యేక దృష్టి పెట్టామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి సిసిఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 22 (ఏ) భూముల సమస్యల పై వారం రోజుల్లో మరింత పురోగతి సాధిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత పత్రాల ప్రత్యేక పరిశీలన జరుగుతున్నట్లు చెప్పారు. రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో కూడా పురోగతి ఉండేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు నిర్మించేందుకు అవసరమైన స్థలాలను గుర్తిస్తామని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ' జలధార - జల హారతి ' పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి చిన ఓబులేసు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, సిపిఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శిద్దా కుటుంబ సభ్యులు

### నిత్యాన్న దానానికి రూ.41 లక్షల విరాళం అందించిన మాజీ మంత్రి శిద్దా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శిద్దా కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు గురువారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు, అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన పథకానికి విరాళం అందించారు. ఈ మేరకు శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు అన్నదాన విరాళం రూ.41 లక్షల చెక్కును టీటీడీ జెఇఓ వెంకయ్య కి అందజేశారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు తరిగొండ వెంగమాంబ అన్నదాన భవన్‌లో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు.

## అకుంఠిత దీక్ష పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 23)
మహోన్నత ఆశయం కోసం వేల సంవత్సరాలు తపస్సు చేసి సఫలీకృతుడైన భగీరథ మహర్షి అకుంఠిత దీక్ష పట్టుదలకు మారుపేరుగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత కొనియాడారు. గురువారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఆయన విగ్రహం, చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మదేవుని ప్రత్యక్షం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి గంగను భూమి పైకి తెప్పించడంలో ఆయన సఫలీకృతులయ్యారని వివరించారు. సంకల్ప బలంతో ఏదైనా సాధించవచ్చునే విషయాన్నివిద్యార్థులు, యువకులు తెలుసుకోవాలని సూచించారు. భావితరాలకు ఈయన చరిత్రను తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పీవీ కృష్ణారావు, ఇతర ఉప్పర, సగర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుధాకరరావు




(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 23)
చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఉప్పుటూరి సుధాకరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెంపొందించేలా పనిచేస్తానని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సహచర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ గ్రామ సభలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 23)
మండలంలోని ఉప్పలదిన్నె పంచాయతీ కార్యాలయంలో గురువారం రెవిన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారావు మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామసభలను రైతులంతా వినియోగించుకోవాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో, ప్రతి దశలోనూ రైతుల ఆమోదం తప్పనిసరి, గ్రామంలోని రైతులకు సర్వే పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసులు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట నరసయ్య, పి మాల్యాద్రి, వ్యవసాయ అధికారి వి రాము, సర్వేయర్ గోపిరెడ్డి, ఆర్ఐ శివ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన జాతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు

### ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 23)
గిరిజన జాతుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి తెలిపారు. గురువారం ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లో ఎస్‌టి కమిషన్ సభ్యులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్‌టి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఎస్‌టి బిడ్డలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యక్షంగా చూసి,విని ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్తపట్నం మండలం రంగాయపాలెంలో గత సంవత్సరం డిసెంబర్ 8 వ తేదీన వేటకు వెళ్లి కాలువలో పడి మరణించిన ఎ.బాల నాగు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బాలనాగు మరణించిన తీరును ఆయన తెలుసుకుని వెంటనే కేసు నమోదు చేయాలని చైర్మన్, పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు చెప్పారు. వీరికి అందించే ప్రయోజనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అత్యధికంగా ఎస్.టి లకు ఆధార్ కార్డుల లేవని తమ దృష్టికి వచ్చిందని వెంటనే ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు అందజేయాలన్నారు. అదేవిధంగా పుట్టిన తేదీ సర్టిఫికెట్ లు, రేషన్ కార్డులు వంటివి వారికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామ పరిధిలోని ఎస్‌టిలు చేపలు పట్టే బకింగ్ కెనాల్ కాలువను ఆయన సందర్శించారు. అక్కడ చేపలు పట్టే గిరిజనులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చేపలు పట్టడానికి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నామని , ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు ఇంకా వాటిని పరిశీలించలేదని తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు.వెంటనే స్పందించిన చైర్మన్ చేపల వేటకు వృత్తిగా ఉన్న వారికి ప్రభుత్వం ఇచ్చే లైసెన్సులు లేదా రాయితీల కోసం నిర్వహించే ఫిషర్మెన్ స్కిల్ టెస్ట్ వెంటనే నిర్వహించి వారికి లైసెన్సులు అందజేయాలన్నారు. ఈ లైసెన్సులు ఉండటం వల్ల ఈ కుటుంబాలకు ప్రభుత్వం అందించే భీమా, ప్రభుత్వ పథకాలు, సొసైటీ లో సభ్యత్వం పొందటానికి వీలుగా ఉంటుందన్నారు.వీరి విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని, మీ సమస్యలని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎస్.టి కమిషన్ ఏర్పాటు చేసి మీ దగ్గరకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని ఆయన చెప్పారు. అంతకు ముందు ఒంగోలు లోని జయ ప్రకాష్ కాలనీ లో ఆయన పర్యటించి అక్కడ ఎస్. టీ ల సమస్యలు తెలుసుకున్నారు.అక్కడ రోడ్డు విషయంలో కొంత మంది ఇబ్బంది పెడుతున్నారని సంఘ నాయకులు ఆయన దృష్టి కి తీసుకువచ్చారు. ఆ రోడ్డు విషయం త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని సంబంధింత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎస్‌టి కమిషన్ సభ్యులు కగ్రక మల్లేశ్వరరావు, కాకి లక్ష్మి, పి వెంకటప్ప, కట్టా సాంబయ్య, డిప్యూటీ డైరెక్టర్, అర్‌డిఓ లక్ష్మీప్రసన్న , జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.







## చెరువుల్లో పూడికతీత పనులు యజ్ఞంలా చేపట్టాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 23)
భూగర్భ జలాలు అత్యంత తక్కువగా ఉన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో చెరువుల్లో పూడికతీత పనులు యజ్ఞంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. గురువారం ఎర్రగొండపాలెం పట్టణంలో జల ధార –జల హారతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి కాలువలు, చెక్ డ్యాములు, చెరువులను సాగుకు అనుకూలంగా మార్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులతో పాటు సాగునీటి సంఘాల అధ్యక్షులు, దాతలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ముందుకు రావాలన్నారు. జిల్లా మొత్తానికి 13 కోట్ల నిధులు కేటాయించగా ఒక్క ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి 9 కోట్లు నిధులు కేటాయించడం ఈ ప్రాంత దుస్థితిని తెలియజేస్తుందని కలెక్టర్ వివరించారు. మే నెల చివరి నాటికి ఈ కార్యక్రమంలో పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంచేందుకు ఒక లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇటువంటి కార్యక్రమాలను అందరి సకారంతో విజయవంతం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం నీటి నిల్వ సంరక్షణను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నియోజకవర్గంలోని 115 చెరువులను బాగు చేసుకుని నీటి నిల్వ చేసుకుంటే భవిష్యత్తులో సమస్య రాదని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఇరిగేషన్ ఎస్ ఈ అబూతలిం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మేదరమెట్ల పంచాయతీకి ఐఎస్ఓ సర్టిఫికెట్ సెక్రటరీ లక్ష్మీకాంత్‌కు అభినందనలు

(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఏప్రిల్ 23)



మేదరమెట్ల గ్రామపంచాయతీలో కేరళ నుంచి వచ్చిన హెబెన్ జార్జ్ ఆడిట్ బృందం పాలనాపరంగా రికార్డులను పరిశీలించారు. రికార్డులన్నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఐఎస్ఓ సర్టిఫికెట్ ను ఎండిఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదగా పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ కు అందజేశారు. జిల్లాలోనే ప్రథమంగా ఐఎస్ఓ సర్టిఫికెట్ మెదరమెట్ల గ్రామపంచాయతీకి దక్కింది. ఈ సందర్భంగా కేరళ ఆడిటర్ హెబిన్ జార్జ్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ పనితీరు అద్భుతం అని కొనియాడారు. ఒక పూట లోనే ఆడిట్ పూర్తి చేసామంటే ఆయన పనితీరు మెచ్చుకోవచ్చని చెప్పారు. తాము ఆడిట్ లో కూర్చున్న వెంటనే రికార్డులు అన్ని సబ్మిట్ చేసి విధి నిర్వహణ పట్ల తనకున్న అంకితభావాన్ని చాటుకున్నాడని హేబిన్ జార్జ్ పేర్కొన్నారు. ఎండిఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మేదరమెట్ల గ్రామపంచాయతీకి ఐఎస్ఓ సర్టిఫికేట్ రావటం గర్వంగా ఉందని అన్నారు. ఈ సర్టిఫికెట్ మూడు సంవత్సరాల వరకు పనిచేస్తుందని చెప్పారు. సెక్రటరీ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ గల ఈ సర్టిఫికెట్ రావడానికి తన సిబ్బంది సహకారం కూడా ఉందని చెప్పారు. అందరి కృషితోనే మేదరమెట్ల పంచాయతీకి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.


QUALITY MANAGEMENT SYSTEM
TQ Cert
CERTIFICATE
This is to certify that the Quality Management System of: Medarametla Grama Panchayat, Near Shivalayam Temple, Medarametla (V), Korisapadu Mandal, Prakasam (Dt), Andhra Pradesh - 523212. LGD Code: 234719
has been found to conform to the standard: ISO 9001:2015
PANCHAYAT DEVELOPMENT OFFICER, GRAM PANCHAYAT, MEDARAMETLA - 523 212, Korisapadu (M), Prakasam (Dt)
TQ CERT SERVICES PRIVATE LIMITED

## ఘనంగా పెన్షనర్ల జనరల్ బాడీ సమావేశం నూతన కార్యవర్గం ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 24)
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, వినుకొండ శాఖ వారి జనరల్ బాడీ సమావేశం వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, పల్నాడు జిల్లా శాఖ, నరసరావుపేట జనరల్ సెక్రటరీ, కోశాధికారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇదే సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గము 03 సంవత్సరముల పాటు అనగా 27/ 04/ 2026 నుండి 26 /04 /2029 వరకు అధికారంలో ఉండి సంఘానికి సేవలందిస్తారని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలను తెలియజేస్తూ గౌరవ సలహాదారుగా గాదే కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులుగా అవ్వారు కోటేశ్వరరావు, అధ్యక్షులుగా భువనగిరి సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారిగా కే వీర రాఘవయ్య, సహాధ్యక్షులుగా ఎం.వి సుబ్బయ్య శర్మ, ఉపాధ్యక్షులుగా యు గురవయ్య, జి నాగేంద్రుడు, వి ఆదినారాయణ సంయుక్త కార్యదర్శిగా చిలంచర్ల సుబ్బారావు, బి కొండయ్య, ఏ రామలింగేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం వెంకటేశ్వర శర్మ, కార్యవర్గ సభ్యులుగా కె చినకోటయ్య, దుబ్బల దాసు, వెంకట సుబ్బారావు, ఎం. సామ్యూల్, పఠాన్ సైషా వలి, ఎం వెంకటస్వామి ఆవుల అనంత రమేష్ టి శేషయ్య ఎస్.కె హుస్సేన్ సాహెబ్ ఎం ఆది రాములు, మహిళా కార్యవర్గ సభ్యులు కె శేష వత్సల, వి లక్ష్మి సామ్రాజ్యం లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు









(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్కాపురం, ఏప్రిల్ 23)

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి వసతులను కల్పిస్తూ, వారి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సాంఘిక సంక్షేమ హాస్టళ్లు సిద్ధంగా ఉన్నాయని ప్రకాశం, మార్కాపురం జిల్లాల సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లను ఆధునీకరించి, ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ముఖ్య విశేషాలు , సౌకర్యాలు

ప్రకాశం జిల్లాలో 52, మార్కాపురం జిల్లాలో 47 హాస్టళ్లు 3వ తరగతి నుండి పీజీ వరకు చదివే విద్యార్థుల కోసం అందుబాటులో ఉన్నాయి. పౌష్టికాహారం – ఆరోగ్యమే మహాభాగ్యం:లి ప్రభుత్వ మెనూ ప్రకారం వారానికి 3 సార్లు చికెన్, 6 గుడ్లు, ప్రతిరోజూ పండ్లు, చిక్కీలతో కూడిన బలవర్ధకమైన భోజనం అందించబడుతోంది. విద్యార్థుల ఆరోగ్యం కోసం ఫోర్టిఫైడ్ రైస్ (బలవర్ధకమైన బియ్యం) వాడుతున్నారు. ప్రతి విద్యార్థికి అవసరమైన కాస్మెటిక్ ఛార్జీలను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. అదనంగా ట్రంక్ బాక్స్, బెడ్ షీట్లు, నోట్ బుక్స్ మరియు క్రీడా సామగ్రి వంటి వస్తువులను ఉచితంగా అందజేస్తున్నారు. విద్యా ప్రగతి:లి 2024–25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో లి99.66% ఉత్తీర్ణతలి సాధించి మన హాస్టళ్లు రికార్డు సృష్టించాయి. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా "ఆల్–ఇన్–వన్" మెటీరియల్, ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. భద్రత కోసం సీసీ కెమెరాలు, శుభ్రమైన తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్లు, పరిశుభ్రత కోసం ప్రత్యేక శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు తమ గ్రామ సచివాలయంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లను సంప్రదించవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఒంగోలు, కొండపి, దర్శి, అద్దంకి, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, బేస్తవారిపేట ప్రాంతాల్లోని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులను సంప్రదించగలరన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అద్భుతమైన వసతులను ఉపయోగించుకుని, పేద విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజానికి గర్వకారణంగా నిలవాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉంది

మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసులురెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఒంగోలులోని తన నివాసానికి హైదరాబాదు నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని, ఆయన త్వరగా కోలుకొని ప్రజాసేవలో పునరంకితం కావాలని కార్యకర్తలు, ప్రజలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ కు లక్షలాది అభిమానులు ఉన్నారన్నారు. వారందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడుతుందని బాలినేని పేర్కొన్నారు.

## మార్కాపురం రోడ్డుపై ప్రత్యేక భద్రతా చర్యలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 23)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, సిఐ రాజేష్ కుమార్ సూచనలతో పొదిలి మార్కాపురం అడ్డరోడ్డులో ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో గురువారం ప్రమాదకరమైన మలుపుల వద్ద ఎస్ఐ సూరెడ్డి రాజేష్ కాన్వెక్స్ మిర్రర్ ఏర్పాటు చేసారు. దీని వల్ల మలుపుల వద్ద అవతలి వైపు నుండి వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపిస్తాయి. డ్రైవర్లు ముందే జాగ్రత్తపడి ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, ఇరుకైన మలుపుల్లో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఎస్ఐ కోరారు.

# సింగరాయకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి డాక్టర్ స్వామి

### వేసవి సెలవుల నేపథ్యంలో

### విద్యార్థులకు పలు సూచనలు చేసిన మంత్రి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 23)

సింగరాయకొండలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురువారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సందర్శించారు. రేపటి నుంచి పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎండలకు బయట తిరగవద్దని, చెరువులు కాలువలలో ఈతలకు వెళ్ళకుండా సురక్షితంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను మంత్రి పరిశీలించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగినప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు భోజనం చేయడానికి, మీటింగ్ నిర్వహించేందుకు ఉపయోగించే మీటింగ్ హాల్ కు మళ్లీ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అయ్యేనాటికి వాటికి మరమ్మత్తులు చేయాలని అధికారులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.













# సేవా పథంలో పెద్దిరెడ్డి కుటుంబం

## దాహార్తిని తీరుస్తూ...

## ప్రాణదాతలుగా నిలుస్తూ పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 23)

ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి నరసారెడ్డి తమ భార్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం, మండుతున్న ఈ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం వారి సేవా గుణానికి నిదర్శనం. ప్రతి ఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఎంతోమందికి ఉపశమనం కలిగిస్తున్నారు. కేవలం చలివేంద్రాలే కాకుండా నరసారెడ్డి సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో మరియు ఆధ్యాత్మిక సేవల్లో చురుగ్గా పాల్గొంటూ సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటు కోవడం ఎంతో అభినందనీయమని శ్రీ కోదండ రామాలయం దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, బద్దెన కళా పీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి ఆదూరి వీర ప్రతాపరెడ్డి తోపాటు పలువురు అన్నారు, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, వారి కుమారుడు డాక్టర్ గా వృత్తిపరంగా విశేషమైన వైద్య సేవలు అందిస్తూ పేదల పాలిట ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారన్నారు. ఒకవైపు తండ్రి సమాజానికి అవసరమైన మౌలిక వసతులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, మరోవైపు కుమారుడు డాక్టర్‌గా ప్రాణరక్షణ బాధ్యతను చేపట్టడం ఆ కుటుంబం యొక్క విశిష్టత తెలియజేయడం ఆదర్శప్రాయమన్నారు. వృత్తి ఏదైనా ప్రవృత్తి మాత్రం 'సేవ' అని నిరూపిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబం, నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు, కీర్తిశేషులు లక్ష్మమ్మ భౌతికంగా దూరమైనా, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

మజ్జిగ వితరణ

ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి నర్సారెడ్డి గురువారం ఎన్జీవో కాలనీ చలివేంద్రం ప్రారంభోత్సవం అనంతరం పలువురు బాధాచారులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మన వేణుగోపాల్‌రెడ్డి, కత్తెరపల్లి రాజశేఖర్‌రెడ్డి, పాపుదిప్ప మల్లికార్జున్‌రెడ్డి మాచుపల్లి రాజారెడ్డి, కనుపర్తి చెన్న కృష్ణారెడ్డి, లేపాకు రామకృష్ణారెడ్డి, ఎస్ ఎస్ సుబ్బరాయుడు, కల్లూరు సుధాకర్ రెడ్డి, మారం రెడ్డి చిన్న వెంకటసుబ్బారెడ్డి, అరవ రమేశ్‌రెడ్డితో పాటు పలువురు ఆయన సేవలను కొనియాడారు.